

మెయిన్‌లో...

వ్యవసాయ రంగానికి నీరు అందించాలి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 23 జూన్, 2024 | పేజీలు : 05

# రోడ్డును పట్టించుకునే వారే లేరా?

### అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ నగరంలోని 12వ డివిజన్‌లోని సికెఎం కాలేజ్ నుండి దేశాయిపేటకు వెళ్లే రహదారి మొత్తం గుంతలమయంగా మారడంతో అటు వైపు ప్రయాణం చేయాలంటే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఈ రోడ్డు పూర్తిగా కంకర తేలి గుంతలమయంగా మారింది. కెనాల్ మీదుగా లక్ష్మీ టౌన్‌షిప్, పైడిపల్లి, సికెఎం కాలేజ్, పోచమ్మ మైదాన్‌కు వాహనదారులు నిత్యం ప్రయాణం సాగిస్తున్నారు. నిత్యావసర సరకుల కోసం అదేవిధంగా వృద్ధులు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలు ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే జంకుతున్నారు. గ్రామాలల్లో ఉన్న రోడ్డు కంటే ఈ రోడ్డు అధ్వాన్నంగా మారిందని ప్రజలు వాపోతున్నారు.

**అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన పట్టింపు కరువు**

ఈ రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో వర్షాకాలం గుంతల్లో నీళ్లు నిలవడంతో అది గమనించక వాహనదారులు ఆ గుంతల్లో పడి ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ విషయాలను డివిజన్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన కనీసం అటు వైపుగా చూడడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వాహనదారులు వాపోతున్నారు. అసలే వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఇంకా ప్రమాదాలు జరగకుండా రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# ధరణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచండి

### కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన ప్రతి రైతుకు ప్రయోజనం చేకూరేలా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరత గతిన ఆన్లైన్ ఎంట్రీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి సంగారెడ్డి ,అందోల్, నారాయణ ఖేడ్, జహీరాబాద్ ఆర్డీఓ లతో తమసీలార్లతోనూ ఆయా మండలాలలో ధరణి పెండింగ్ దరఖాస్తులపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మండల వారీగా ఆయా మాడ్యూల్స్‌లో పెండింగ్ లో ఉన్న దరణి దరఖాస్తులపై చర్చించారు. వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. తహసీల్దార్లు తమ లాగిన్‌లో ఏ ఒక్క ధరణి దరఖాస్తు సైతం పెండింగ్‌లో ఉండకుండా రెండు రోజుల వ్యవదిలోపు అన్నింటిని పరిష్కరించాలని ఆదేశించారు. మ్యుటేషన్ ,సక్సేషన్, నాలా కన్వర్డస్ , ఖాతా మెర్జింగ్ పాస్ పుస్తకాలలో డేటా కరెక్షన్ టీఎం 33 తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్లు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన జరపాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు అస్కారం లేకుండా వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికను నిబందనలకు అనుగుణంగా రూపొందించి ఆర్డీఓ లాగిన్‌కు ప్రొర్వార్డ్ చేయాలని సూచించారు. దరఖాస్తుల సత్వర పరిశీలన కోసం అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజు వారీగా నిశిత పరిశీలన జరపాలని ఆర్డీఓ లను ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫిరెన్సు సమీక్షలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి ఆర్‌డిఓలు తహసీల్దార్లు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# తొలకరి పలకరించే... రైతు మది పులకించే

### భూపాలపల్లి జిల్లాలో 2 లక్షల 43 వేల ఏకరాల పంట సాగు

### సాగుకు సిద్ధమైన అన్నాదాతలు

### వర్షాలతో రైతుల్లో చిగురించిన ఆశలు





**ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రైతులు దుక్కులుదున్ని భూమి చదును చేసుకొని ఖరీఫ్ సాగుకోసం రైతులు సిద్దపడ్డారు.దుక్కులు చదును చేసుకొని విత్తనాలు కొనుగోలు చేసి అన్నదాతలు అన్ని ఏర్పాట్లు చేసుకున్న జూన్ 12 నుండి పడవలసిన వర్షాలు పడక పోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ఈ సంవత్సరం జిల్లా వ్యాపితంగా 2లక్షల 43 వేల ఏకరాలలో పత్తి, వరి,మిర్చి మెదలైన పంటలు సాగవుతాయని వ్యవసాయ అధికారులు ఇప్పటికే అంచనా లు వేశారు. దానికి అనుగూనంగా విత్తనాలు, ఎరువులు అందుబాటులలో ఉంచారు. జూన్ మాసం చివరి వరకు కూడా వర్షాలు పడక పోవంతో కొంత నిరాశకు గురైనారు.అంతలోనే జిల్లా వ్యప్తంగా తోలకరి వానలు పడడటంతో అన్నదాతల్లో కొత్త ఆశలు చిగురించాయి. కొంత వర్షాలు అలస్యమైనప్పటికి ఈ వానలు పడటంతో చకచక పనులు పూర్తిచేసి విత్తనాలు విత్తడంకోస రైతులు ఊరట చెందుతున్నారు. కొంత మంది రైతులు జూన్ 15 లో ముందు ఇప్పడికే పత్తి విత్తనాలు వేసి వానలు పడక పోవడంతో మొలకెత్తిన మొక్కలను కాపాడటం కోసం భగీరథ ప్రయత్నం చేయడం జరిగింది. డ్రబ్బులతో నీళ్ల తెచ్చి వాటిని బతికించడంకోసం పడరాని పాట్లు పడ్డారు.ఇంతలోనే తొలకరి వానలు పలకరించడంతో అన్నతాలల్లో మదిపులకించిపోయింది.ఈ సంవత్సరం వానలు లేటుగా పడతున్నాయని సకాలంలో విత్తనాలు వేయడం కష్టం అనుకున్నారు. అదును దాటిపోతుందోనని ఆందోళన పడుతున్న రైతులకు ఈ వానలు ఎంతో మేలు చేశాయని చెప్పవచ్చు వర్షాలతో రైతులు విత్తనాలు విత్తే పనిలో బీజి అయ్యారు.జిల్లా వ్యాప్తంగా 11 మండలాల్లో 437.5 మిల్లి మీటర్ల వర్షాపా తం నమోదైంది. భూపాలపల్లి 52.4,గణపురం 48.5, రేగొండ 15.0,మొగుళ్లపల్లి 23.4,,25.2,చిట్యాల 35.8, మలహర్‌రావు 54.2, కాటారం 18.2,మహముత్తారం 24.6,మహదేవపూర్ 57.4,పలిమెల 82.8 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పలిమె లలో 82.8 అత్యదికంగా వర్షాలు పడగా రేగొండలో అత్యల్పంగా వర్షం పడింది.జిల్లా వ్యాప్తంగా యావరేంజిగా చూస్తే 39.7 మిల్లిమీటర్ల వర్షం పడింది. శుక్ర వారం రాత్రి జిల్లా లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడ్డాయి.కొన్ని చోట్ల పిడుగులు చెట్లు విరిగి పడ్డాయి.ఏదేమైన ఈ వర్షాలతో రైతులకు కొంత ఉపయోగ కరంగానే ఉందని చెప్పవచ్చు ఈ ఖరీఫ్ లో కూడా రైతులు ఆశించిన స్థాయిలో సకాలంలో వర్షాలు పడి మంచి పంటలు పండి రైతులకు మేలు జరిగాలని కోరుకుందాం.

## డిసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/జనగామ టౌన్: జనగామ జిల్లాకు నూతనంగా వచ్చిన డీసీపీ రాజమహేంద్ర నాయక్‌ను జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిగురు విజయ్‌కుమార్, జాయ మల్లేష్, మేకల మల్లేశం, మంగ లక్ష్మణ్, బొడ్డు భాస్కర్, గుర్రం వెంకటేష్, గుర్రం శ్యామ్, ఇల్లందుల అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపిపి

ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.1కోటితో గ్రామంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, లింగాలఘణపురం ఎఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి శనివారం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, పంచాయితి కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

ప్రజాపక్షం/ఏటూరు నాగారం : ఇసుక లారీలతో మృత్యువాత పడిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి శనివారం ఏటూరు నాగారం ఐటీడీఏ ముందు జాతీయం రహదారిపై బైఠాయించి ఆందోళన చేపటిన బాధిత కుటుంబ సభ్యులు బోడ శ్రీను మృత్తిడి భార్య మాన బందెల సాంబయ్య భార్య అశ్విని, మరియు వారి కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. గత 4నెలల క్రితం జిడివాగు ప్రాంతంలో గుర్తు తెలియని ఇసుక లారీ ఢీకొంది దీంతో ఇరువురు మృతి చెందారు. నాటి నుండి నేటి వరకు ఇట్టి ఇసుక లారీలను గుర్తించలేదు. తమ కుటుంబానికి ఏలాంటి న్యాయం చేయలేదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్న క్రమంలో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఏటూర్ నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ లు బాధిత కుటుంబాలకు నచ్చజెపి న్యాయం చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమింప చేశారు.

# ప్రైవేట్ స్కూల్స్‌లో దోపిడీ అరికట్టాలి

### డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్



ప్రజాపక్షం/కమలాపూర్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో పాఠశాల యజమాన్యం ఇష్టారాజ్యాంగా పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫాం, స్టేషనరీ వస్తువులు పాఠశాలల్లో అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న పాఠశాలలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండలంలోని అంబాల సాకేత పాఠశాల ఎదుట డిఎస్ఏ విద్యార్థి సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. సాకేత ప్రైవేట్ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫాం, స్టేషనరీ వస్తువులు అమ్ముతున్నారని రూమ్ లో భద్రపరిచి ఉన్న యూనిఫాం లు బయటకు తీసుకొచ్చి వాటితో పాఠశాల ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ... సాకేత ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం నియమ నిబంధనలు ఏవి ఖాతారు చేయకుండా పాఠశాలలోనే ఒక రూమ్ లో యూనిఫాం, పుస్తకాలు స్టేషనరీలను భద్రపరిచి ఒక ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు యూనిఫాంను, పుస్తకాలను అధిక ధరలకు అమ్ముతున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ పాఠశాలలపై ప్రభుత్వ నియంత్రణ కరువైందని, అలాగే మండల విద్యాధికారి ఐదు మండలాలకు ఒక్కరే ఉండడం వల్ల ప్రైవేట్ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ కరువైందని, ఆ కారణంగానే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ విషయంపై జిల్లా విద్యాధికారి స్పందించి పర్మిషన్ లేకుండా అడ్మిషన్లు కొనసాగిస్తున్న సాకేత పాఠశాల యాజమాన్యం పై తగిన చర్యలు తీసుకోవాలని, మండల విద్యాధికారి లేనందున ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి కాబట్టి మండలానికి సంబంధించి ఎంఈవోను పూర్తి స్థాయిలో నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్, కో కన్వీనర్లు గణేష్, ఉప్పుల శివ, సంఘం నాయకులు అనిల్, రవి కుమార్, కార్తీక్, హాథిరం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభం



ప్రజాపక్షం/మంగపేట : ములుగు జిల్లా మంగపేట మండలం లో తిమ్మంపేట గ్రామంలో మంత్రి సీతక్క చొరవతో మంజూరు అయిన మెటల్ రోడ్డు, శనివారం రోజున పనులను మండల అధ్యక్షుడు మైలా జయరాంరెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి వెన్నుముక రైతులు రైతులు పొలల్లోకి వెళ్లేదారి గుంతల మయంగా ఉండడంతో ఈ పదిసంవత్సరాల నుండి చాలా ఇబ్బందులు పడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మంత్రి సీతక్కకు తిమ్మంపేట గ్రామ రైతుల సమస్య గురించి చెప్పగానే వెంటనే స్పందించి రోడ్డు మంజూరు చేయించడం జరిగింది. రైతులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సినియర్ నాయకులు మసిరెడ్డి, వెంకట్ రెడ్డి, బీసీ సెల్ మండలం అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధీగొండ కాంతారావు, మండల మహిళా శానం నిర్మల, తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు చిన్న పల్లి రాంబాబు, గ్రామ ప్రధాన కార్యదర్శి బోడ బొర్రయ్య, మైప లాలయ్య, బోడ రామచంద్రం, శానం నవీన్, శానం సత్యం, ఆక సతీష్, పూజారి మోహన్ రావు, ఆక వెంకట్రరావు, దంతనపల్లి రవి, అల్లె నందమయ్య, దంతనపల్లి భద్రయ్య, బోడ జయరాజు, ఏల్పి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## కాఫెడ్ ఆధ్వర్యంలో కులమతాలపై అవగాహన

ప్రజాపక్షం/వాజేడు : కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కుల మతాలపై అవగాహన సదస్సు వాజేడు మండలం ఏడ్జెర్లపల్లి గ్రామంలో శనివారం నిర్వహించారు. కుల మతాల విభేదాలు లేకుండా సమానత్వంగా కలిసి ఉంటేనే ఏదైనా సాధించగలమని, మనం అభివృద్ధికి మనమే బాటలు వేసుకోవాలని కులం అనే బేధం లేకుండా కలిసిమెలిసి ఉంటేనే కలదు సుఖమని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పిన విధంగా ఐక్యమత్యమే మహాబలం అని గ్రామ ప్రజలకు తెలిపారు. మన గ్రామంలో ఎన్ని సమస్యలున్న కులం అనే బేధం లేకుండా ఐక్యమత్యంగా ఉంటే సాధించాగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్, రమాదేవి, భాస్కర్, నర్సింగరావు, గ్రామస్తులు ఉన్నారు.

## రాహుల్ గాంధీని కలిసిన మైనార్టీనేత షానావాజ్ బేగ్



ప్రజాపక్షం / కాజీపేటః రాహుల్ గాంధీని కలిసిన షానావాజ్ బేగ్. కాజీపేట పట్టణం దర్గా ప్రాంతానికి చెందిన గ్రీన్ స్టార్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడు ఎండి. షానావాజ్‌బేగ్ ఢిల్లీలోని జన్‌పథ్ పదవ బ్లాక్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా రాహుల్ గాంధీని కలిసి పుష్పగుచ్ఛం అందించి, ముస్లీం మైనార్టీల సమస్యలను పరిష్కారంకోసం పోరాడాలని ముస్లీం మైనార్టీ కోటలోని ఎమ్మెల్సీ పదవులను అర్హులకు కేటాయించాలని రాహుల్ గాంధీకి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన ఛాంబర్ ప్రతినిధులు



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో శనివారం కలిసి వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో పేరుకపోయిన పలు సమస్యలపై వివరించి విజ్ఞాపన పత్రాలను అందచేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ మార్కెటింగ్ శాఖాధికారులకు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రిని కలిసిన వారిలో ఛాంబర్ మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య, ఛాంబర్ జాయింట్ సెక్రటరీ సాగర్ల శ్రీనివాస్, అడ్తి సెక్షన్ అధ్యక్షుడు ఎన్‌రెడ్డి లింగారెడ్డి, కాటన్ సెక్షన్ అధ్యక్షుడు చింతలపల్లి వీరారావు, కోల్డ్ స్టోరేజ్ సెక్షన్ అధ్యక్షుడు కంభంపాటి శ్రీధర్ పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయండి



ప్రజాపక్షం/భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ఉమ్మడి మాణిక్యాపూర్‌లో రేపు జరుగనున్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండలంలోని ములుకనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్, వక్తలుగా ప్రొఫెసర్ కాశీం, రెంజర్ల రాజేష్ పాల్గొంటారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల నుండి బహుజన మేధావులు హాజరుకావాలని కోరారు. మండలంలో వివిధ గ్రామాల నుండి ఎస్‌సి ఎస్‌టి బిసి మైనారిటీ ప్రజలు ఆవిష్కరణకు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, నాయకులు తాళ్లపెల్లి ఐలయ్య, అశోక్, చిరంజీవి పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలకు ఎంపికలు

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: క్రీడ పాఠశాలల ప్రవేశానికై మండల స్థాయి ఎంపికలలో పాల్గొనే అభ్యర్థులు (ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన వారు ) ఈనెల 24న మండలంలోని తిమ్మంపేట జిల్లా పరిషత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని మండల నోడల్ అధికారి ఎండీ పర్వేజ్ ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థులు 4వ తరగతి చదువుతూ 01.09. 2015 నుండి 31.08.2016 మధ్యలో జన్మించిన వారై ఉండాలన్నారు. అభ్యర్థులను ఎత్తు, బరువు, 30 మీటర్ల పరుగు, స్టాండింగ్ లాంగ్ జంప్, 800 మీటర్ల పరుగు, 6X10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్టులను అభ్యర్థుల ప్రామానికాల ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికలకు వచ్చే అభ్యర్థులు జనన ధృవీకరణ పత్రం, పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు 2 తీసుకురావాలన్నారు. ఇతర వివరాలకు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ కొండా రవి ని సంప్రదించాలన్నారు.

# జాడలేని వర్షాలు.. రైతన్న ఎదురు చూపులు

### భారీ వర్షాలు కురిస్తేనే పంటలకు మేలు
### రుతుపవనాల బలహీనంతో వర్షాభావ పరిస్థితి



ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : వర్షాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఆకాశం మేఘావృతమై ఉంటున్నా చినుకు జాడలేదు. అప్పుడప్పుడు కురుస్తున్న తేలికపాటి వర్షాలు సాగుకు పూర్తి స్థాయిలో అనుకూలంగా లేవు. ఈ ఏడాది రుతుపవనాలు ముందుగానే వచ్చి సకాలంలో వర్షాలు కురుస్తాయని భావించిన రైతులకు నిరాశే ఎదురయింది. నైరుతి రుతు పవనాలు బలంగా విస్తరించకపోవడంతో జిల్లాల్లో వర్షా భావ పరిస్థితులు నెలకొన్నాయి. తొలకరి వర్షానికి దుక్కులు సిద్ధ చేసుకుని విత్తనాలు నాటిన రైతులకు ఆ తరువాత వర్షాలు మొఖం చాటేయడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. మరికొంత మంది రైతులు గడిచిన రెండు,మూడు వారాల క్రితం కురిసిన వానలకు దుక్కులు సిద్ధం చేసుకున్నా వర్షాలు కురవకపోవడంతో విత్తనాలు నాటలేదు. దీంతో రైతులు నిరంతరం ఆకాశం వైపు వర్షాలు కోసం చూసే పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది మే 31 నాటికే నైరుతి రుతుపవనాలు దేశంలో కేరళ తీరాన్ని తాకగా కొద్ది రోజుల్లోనే రాష్ట్రంలోకి ప్రవేశించాయి. అయినప్పటికీ భారీ వర్షాలు కురవలేదు. అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసి మమ అనిపించాయి. జూన్ నెలలో కురవాల్సిన సగటు వర్షపాతం కూడా నేటికి నమోదు కాలేదు. వరంగల్, హన్మకొండ జిల్లాలలో 20 శాతం, భూపాలపల్లి జిల్లాలో 24 శాతం,ములుగు జిల్లాలో 34 శాతం మేర లోటు వర్షపాతమే నమోదు అయినట్లు వాతావరణశాఖ తెలిపింది. రోజులు గడిచినా కొలది ఎండలు కొడుతున్నాయే తప్ప వానలు పడడం లేదని రైతులు వాపోతున్నారు. ఆకాశంలో మేఘాలు కనిపిస్తున్నా సాయంత్రం వరకు మాయమైపోతున్నాయని, ఒక వేళ వర్షాలు పడినా చిన్నపాటి చినుకులకే పరిమితం అవుతున్నాయే తప్ప దుక్కులు తడిసేలా భారీ వర్షాలు కురవడం లేదని చెబుతున్నారు. నైరుతి రుతుపవనాలు రోజు రోజుకు బలహీనపడు తున్నాయన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ పాటికే భారీ వర్షాలు కురిసేవని, నేడు తేలికపాటి వర్షాలకు మాత్రమే జూన్ నెల పరిమితం అయిందని చెబుతున్నారు. బంగాళాఖాతంలో ఏదైనా అల్పపీడనం ఏర్పడి భారీ వర్షాలు కురిస్తే తప్ప వ్యవసాయం ముందుకు సాగేలా కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. కాగా జూన్ నెల ఖరు నాటికైనా కొంత ముసురుతో కూడిన వర్షాలు కురిస్తే పరిస్థితి చక్కబడుతుందని అధికారులు చెబుతున్నారు.అయితే ఈ లోగా పత్తి విత్తానాలు నాటిన రైతులు వాటిని కాపాడుకునేందుకు తంటలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండలకు పత్తి మొక్కలను కాపాడుకునేందుకు పలు చోట్ల బిందెలతో నీరు పోయడంలాంటివి చేస్తున్నారు. అలాగే చాలా మంది రైతులు వరి నార్లు ఇంకా పోయలేదు. మొక్కజొన్న విత్తనాలు కూడా వర్షాలు కురిసాకనే వేయాలనే ఆలోచనతో ఉన్నారు. కాగా వర్షాలు సకాలంలో కురవకపోవడంతో అన్ని పంటల సాగు ఆలస్యమయ్యే ప్రమదం ఏర్పడింది. దీంతో రైతులంతా వరుణుడి కరుణ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

# రైతుల పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్



ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు) : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ చేస్తామనడంతో శనివారం మండల కేంద్రంలోని కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన శివ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగష్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ ఎన్ని సమస్యలున్న చేసి తీరుతానని లేని పక్షంలో ముక్కు నేలకు రాస్తానని చెప్పడం జరిగింది. అదే మాట మీద నిలబడి 21వ తేదీన రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తో రెండు లక్షల రుణమాఫీకి ఆమోదం తెలపడం జరిగిందని అనానరు. ఈ సందర్భంగా ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ, సిఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కళాధర్‌రావు, యువ నాయకులు బాలసాని వేణు, ఎంపిటిసి సీతాదేవి, ఎంపిటిసి గార్లపాటి రవి, గుండమల్ల కిరణ్, చిట్టెం వాసు, మంచాల భూషణం, చిట్టి మల్ల దేవా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 24న స్పోర్ట్స్ పాఠశాల మండల స్థాయి ఎంపికలు

ప్రజాపక్షం/తొర్రూరు : ఈనెల 24న స్పోర్ట్స్ పాఠశాలకు మండల స్థాయి ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము తెలిపారు. ఈసందర్భంగా ఒక ప్రకటనలో వివరాలను తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాదికార సంస్థ హైదరాబాదు ఆదేశానుసారం హైదరాబాదులోని హకీంపేట స్పోర్ట్స్ పాఠశాలలో 2024—25 సంవత్సరానికి గాను 01.09.2015 నుండి 31.08.2016 మధ్య జన్మించిన బాల బాలికలకు 4వ తరగతి ప్రవేశాల కొరకు మండల స్థాయిలో ఈనెల 24న తొర్రూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో ఎంపికైన బాలబాలికలకు ఈనెల 29న జిల్లా కేంద్రంలో మహబాదులోని ఎన్‌టిఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈఎంపికలో పాల్గొనే బాలబాలికలకు ఎత్తు, బరువు, పరుగు పందెం, షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ, తదితర వాటిపై పరీక్షలు నిర్వహించబడునని, ఇందులో అర్హత సాధించిన 20 మంది బాలురు, 20 మంది బాలికలను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఆసక్తి ఉన్న విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆర్థిక సహాయం అందజేత

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామంలో మేడోజు వడ్ల చంద్రయ్య అనారోగ్యంతో మృతిచెందగావారి కుటుంబాన్ని సామాజిక సేవకులు కోడూరి శివకుమార్ గౌడ్ పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వంచ వెంకట్‌రెడ్డి, వడ్ల నరసయ్య, మహాత్మ చారి, చిన్న రామస్వామి, మైపాల్‌రెడ్డి, వంచ నర్సింహారెడ్డి, గుత్తి సిద్దిరాములు, కొంక కనకయ్య, పిట్టల ఇస్తారి, చెరుకు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగులో అన్నదాతలు జాగ్రత్తలు పాటించాలి



ప్రజాపక్షం/రాయపర్తి : ప్రస్తుత వాతారణ పరిస్థితులలో రైతులు వరి లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్ అన్నారు. శనివారం మండలంలోని జేతురామ్ తండా, మొరిపిరాల, రాగన్నగూడెం గ్రామాలలో వరి పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులు పచ్చి రొట్ట పైరుగా పెసర, జీలుగ మొదలగు పచ్చి రొట్ట పైర్లను తప్పనిసరిగా వేసుకొని పూత దశలో ఎస్ఎస్‌పి వేసుకొని నేలలో కలియ దున్నాలని అన్నారు. ప్రస్తుతం వరిలో దీర్ఘ కాలిక వరి రకాలకు నారు పోసుకునే సమయం అయిపోయిందని, ఇంకా నార్లు పోయని రైతులు ప్రస్తత పరిస్థితులలో మధ్య కాలిక రకాలను సాగు చేసుకొనే రైతులు జగిత్యాల వరి 2, 3, వరంగల్ సన్నాలు, వరంగల్ సాంబ, జగిత్యాల మశూరి రకాలను సాగు చేసుకోవాలని అన్నారు. వరి నాటు వేసే వారం రోజుల ముందు నారు మడిలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను ఒక గుంట నారు మడికి 400 గ్రా॥ ల చొప్పున వేసినచో వరి నారు పెట్టిన తర్వాత గొట్టం రోగం, కాండం తొలిచే పురుగు రాకుండా అరికట్టవచ్చని అన్నారు. రైతులు ఈ పద్ధతులు పాటించి వరిలో అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సురేష్, కన్సల్ టెంట్ జాతీయ ఆహార భద్రత మిషన్ అధికారి పి.సారంగం, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ లిస్ట్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలి



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : మెడికల్ కళాశాలలో 32 పోస్టులు మంజూరు కాగా దానికి నోటిఫికేషన్ ఇవ్వగా 2 వేల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్న వాటిని మెరిట్ లిస్ట్ ప్రకారం చేస్తున్నామని చెప్పి మెరిట్ లిస్టు కూడా ప్రకటించారని, కానీ మరల దానికి విరుద్ధంగా దానికి ఒక కమిటీ కూడా వేశారు. ఆ కమిటీ అభిప్రాయం లేకుండానే కమిటీకి తెలియకుండానే పోస్టులు భర్తీ చేస్తున్నారని అనుమానానికి దారి తీస్తున్నదని ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయం ముందు ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో ఉద్యోగుల విషయంలో ఏ ఒక్క పోస్టుకు అన్యాయం జరిగిన అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఊరుకునే ప్రసక్తే లేదని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో అధికారులు ఆట ఆడుతున్నారని లంచాలకు ఏ ఒక్కరూ బ్రోకర్‌గా ప్రవర్తించిన పెద్దయెత్తున ధర్నా రాస్తారోకో దీక్షలు చేపడతామని హెచ్చరించారు. నీతి నిజాయితీగా అర్హులకు, నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు సోమవారం కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చి కలెక్టర్‌ను కలవాల్సిందిగా కోరారు. ఏవైనా అవకతవకలు జరిగినట్లయితే సందేహాలు ఉంటే 9963099833 నెంబర్‌లో నిరుద్యోగులు సంప్రదించాలని కోరారు. నూనె శ్రీనివాస్, కాకి రవిపాల్, సంజీవ, ప్రకాష్‌రెడ్డి, రమేష్, సాంబయ్య, పాల్గొన్నారు.

# సంవత్సరం నుండి దర్శనమిస్తున్న మట్టి కుప్పలు



ప్రజాపక్షం/గోవిందరావుపేట : మండల పరిధిలోని రాఘవపట్నం గ్రామ పంచాయతీలోనే 2వ వార్డులో రోడ్డుపై మట్టి కుప్పలు పోసి సంవత్సరం గడుస్తున్నప్పటికి ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి పలుమార్లు మొరం తొలగించాలని వార్డు ప్రజలు కార్యదర్శులు దృష్టికి తీసుకెళ్ళిన ప్పటికి తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురి ఆరోపణలు మెండుగా ఉన్నాయి. అంతేకాకుండా వీధుల్లో వాళ్లు వాహనాలు ఎదురుగా వెళ్ళాలంటే అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని చెబుతున్నారు. మట్టి కుప్పలు రోడ్డుపై పోయడం వలన వర్షాలు పడుతున్న సమయంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2024 ఫిబ్రవరి మాసంలో పంచాయతీ పాలక వర్గం రద్దు అయిన నాటి నుండి ఇన్‌చార్జి కార్యదర్శి దృష్టికి వార్డులోని సమస్యలు తీసుకెళ్ళినప్పటికి చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా తయారయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి మాసం నుండి పలు వార్డుల్లో మౌళిక సమస్యలపై ఇన్‌చార్జి కార్యదర్శి దృష్టికి తీసుకెళ్ళినప్పటికి ఎవరేమిటి నాకు చెప్పేది నేనే మంత్రి నేనే రాజు అన్న చందంగా ఇన్‌చార్జి కార్యదర్శి వ్యవహరిస్తున్నాడని పలువురి ఆరోపణలు మెండుగా ఉన్నాయి. సంబంధితశాఖ జిల్లా అధికారులు స్పందించి పలు వార్డుల్లో మట్టి కుప్పలను తొలగించి ప్రమాదాలు జరగకుండా చర్యలు గైకొనాలని వినతి కోరుతున్నారు.

# గజ్వేల్ నియోజకవర్గంలో నర్సారెడ్డి పనితీరు భేష్

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ప్రజాపక్షం/గజ్వేల్ : గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి పనితీరు బాగుందని, పార్లమెంటు ఎన్నికల్లో సైతం మంచి ఫలితాలు సాధించినట్టు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ల మడుపు భూంరెడ్డి, గంగుమల్ల ఎలక్షన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డితోపాటు పార్టీ సీనియర్ నేతలు కలిసి గజ్వేల్ నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులను ఆయన దృష్టికి తెచ్చిన సందర్భంగా మాట్లాడారు. కష్టపడే మనస్తత్వం కలిగిన నర్సారెడ్డికి మంచి భవిష్యత్తు ఉందని, గత దశాబ్దకాలంగా తనకు అనుబంధం ఉన్నట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలోనే గజ్వేల్ నియోజకవర్గ పరిస్థితులు భిన్నంగా ఉండగా, అక్కడ నెట్టుకు రావడం అంత సులభం ఏమీ కాదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వద్ద సైతం నర్సారెడ్డికి మంచి మార్కులు ఉండగా, ఆయన సూచించిన అభ్యర్థులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వనున్నట్లు చెప్పారు. గజ్వేల్ మార్కెట్ కమిటీ నియామకంపై నర్సారెడ్డి సూచించిన పేర్లతో రెండు రోజుల్లో జీవో విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు గౌరవం గుర్తింపు ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రూపులను పక్కనపెట్టి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. కాగా మొదటగా గజ్వేల్ తో అనుబంధం ఉన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావును కలిసి నియోజకవర్గంలోని వివిధ నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మోహన్, శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్, మథిన్, సర్దార్ ఖాన్, సమీర్, రాములు గౌడ్, భాను ప్రసాద్, పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి



ప్రజాపక్షం/మహదేవపూర్ : మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని శనివారం మండలకేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో కార్మికులు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు చెల్లించాల్సిన మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అన్నారు.విద్యార్థులకు అందించే గుడ్డుకు అదనంగా బడ్జెట్ కెటాయించాలని లేని పక్షంలో గుడ్లను ప్రభుత్వమే సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని మధ్యాహ్న భోజన పథక నిర్వహణకు సబ్సిడీ ద్వారా గ్యాస్ అందించాలని కార్మికులకు బ్యాంక్ రుణాలు అందించాలని అన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులకు పిఎఫ్,ఈ ఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ యూనిఫాంతో పాటు సామాజిక భద్రత కల్పించాలని అన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులకు 10 వేల వేతనం ఇస్తామన్న ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు శారద,వెంకటమ్మ,సుజాత,బుజ్జమ్మ,పార్వతి,మల్లమ్మతదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ పోలీసులకు ప్రశంసలు



ప్రజాపక్షం/నెక్కొండ : మండలంలోని పలు గ్రామాలకు మండల కేంద్రంతో లింక్‌గా ఉన్న ప్రధాన రహదారుల మూల మలుపులలో వర్షాకాలం ప్రారంభం కావడంతో విపరీతమైన చెట్లు పెరిగి మూల మలుపుల వద్ద ప్రమాదాలు జరుగుతున్నందున ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని నెక్కొండ పోలీసులు సిఐ చంద్రమోహన్, ఎస్ఐ మహేందర్‌ల ఆధ్వర్యంలో పనికర, దీక్షకుంట, నర్సంపేటకు వెళ్లే రహదారి మూలమలుపుతో పాటు పలు గ్రామాలలో మూల మలుపుల వద్ద దారికి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలనను నరికివేసి, మూలమలుపుల వద్ద జెసిబిలతో చదును చేసి ప్రయాణికులకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసిన నెక్కొండ పోలీసులు. పోలీసులు ప్రజలకు చేస్తున్న శ్రమదానానికి పలు వర్గాల ప్రజలు నెక్కొండ పోలీసుల సేవలను ప్రశంసించారు. ఈ సేవా కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం / నర్సంపేట : ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, ప్రజా సంఘం నాయకుడు కొత్తకొండ రాజమౌళిలు అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో విపరీతంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అమ్ముతున్నారని, వాటిపై అధికారులు నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందిగా అమలుచేసి ప్రైవేట్ స్కూళ్లలో నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు 25శాతం ఉచితంగా అందించాలన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని, పర్మిట్ దాని వాహనాలను సీజ్ చేయాలని, పిట్‌నెస్ లేని డ్రైవర్లను తొలగించి అనుభవజ్ఞులైన డ్రైవర్లను కేటాయించాలన్నారు.కాలం చెల్లిన వాహనాలను నిలిపివేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, సరైన స్కూల్ భవనాలు, సకాలంలో పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, రెగ్యూలర్ ఎంఈఓ లను నియమించాలన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు, నాయకులు కల్లపల్లి రాకేష్, కొత్తకొండ అజిత్, సాంబారి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒ కార్యాలయం తనిఖీలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అల్లాదుర్గం మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి సిహెచ్ ఎల్లయ్య శనివారం ఆకస్మికంగా తనకి చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ తరువాత ప్రజా పాలన సేవా కేంద్రం నడుస్తుందా లేదా అని పరిశీలించారు. కార్యాలయంలో జరుగుతున్న వివిధ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన సేవా కేందంలో జీరో కరెంట్ బిల్, గ్యాస్ కలెక్షన్ వెరిఫికేషన్ చేసుకోవచ్చని తెలియజేశారు. ఉపము ఖ్య కార్య నిర్వహణ అధికారి రంగాచారి, ఎంపీడీ వో కేశంకర్, జూనియర్ సహాయకులు సజ్జాత్ అ లీ, కంప్యూటర్ ఆపరేటర్లు లక్ష్మణ్ నరేందర్ లో ఉన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** రైతులకు లబ్ది చేకూరే విధంగా క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలని, రైతులకు సలహా, సూచనలు ఇస్తూ వారిని మానిటరింగ్ చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అధికారులకు సూచించారు. శనివారం జిల్లా ప్రజాపరిషత్తు 2వ,3వ, 4వ స్థాయి సంఘాల సమీక్ష సమావేశం జడ్పీ చైర్‌ఫర్సన్ రోజాశర్మ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ రోజాశర్మ మాట్లాడుతూ... వర్షాకాలంలో రైతులకు ఎలాంటీ ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన విత్తనాలను అందేవిధంగా చూడాలని, నకిలి విత్తనాల పట్ల రైతులకు అవగహాణ కల్పించాలని రోజాశర్మ అధికారులను ఆదేశించారు. రైతులకు ఏలాంటి విద్యుత్ అంతరాయం కలుగకుండ చూడాలని తెలిపారు. అలాగే నూతన విధ్యా సంవత్సరంలో విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలపై శ్రద్ధ చూపాలని అన్నారు. ఈసమావేశంలో జడ్పిటిసిలు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మినీ గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల గడువు పెంపు



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** జిల్లాలోని కౌడిపల్లి, మెదక్ గిరిజన సంక్షేమ మినీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ గడువు జులై ఒకటి వరకు పెంచినట్లు ఆ సంస్థ ప్రాంతీయ సమన్వయకర్త సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటవ తరగతిలో కొత్త అడ్మిషన్లు, రెండవ తరగతి నుండి 5వ తరగతి వరకు పరిమిత సంఖ్యలో గల ఖాళీల కోసం సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని సూచించారు. మెదక్, కౌడిపల్లి మండలాలకు చెందిన గిరిజన బాలికలు జనన, కుల, ఆదాయ, స్టడీ సర్టిఫికెట్లు తీసుకొని ఆయా పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సీబీఎస్ ఈ విధానంలో విద్యా బోధన ఉంటుందని, ఈ చక్కటి అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆద్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీ తీర్మానం చేశారని శనివారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రమేష్‌తో పాటు పిఏసిఎస్ చైర్మన్ రవిందర్,డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బీరం సుధాకర్ రెడ్డి,నాయకులు కక్కెర్లరాజు, ఎంపిటిసి వరుణ్ గాంది,ఆత్మకూరు మాజీ ఎంపిటిసి పరికరాల వాసు, నాయకులు ఆల్వాల్ రవి, శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సంగెం :** సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ ప్రకటించడంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళావతి నరహరి, మండలాధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి, పరకాల అధికార ప్రతినిధి జనగాం రమేశ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేశ్, నాయకులు హరిబాబు, సంపత్‌రెడ్డి, వీరమ్మ, సుమలత, నరేశ్, రజిత రాజు, సంధ్య, రాజ్‌కుమార్, పాషా, లక్ష్మ ణ్, కిషోర్‌యాదవ్, వెంకటయ్య, కుమారస్వామి, ప్రభాకర్, సంపత్, వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ, సదయ్య తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గీసుకొండ :** సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఏకాలంలో రూ. 2 లక్షల రుణాల మాఫీ ప్రకటన చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతులందరికీ అన్ని విధాల అండగా ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలనపల్లి శ్రీనివాస్ అన్నారు. కోనాయిమాకుల వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, జిల్లా నాయకుడు వీరగోని రాజ్‌కుమార్, మండల రైతు అధ్యక్షుడు చెరుకుపల్లి సాంబరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు దూలం వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రూ.2లక్షల రుణమాఫీకి క్యాబినేట్లో నిర్ణయం తీసుకోవడంతో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి , కిసాన్ కాంగ్రెస్ స్టేట్ చైర్మన్ అన్వేష్ రెడ్డిల ఆదేశాల మేరకు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ నిదిగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పిన్నింటి నారాయణ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిడి నరేష్, మండల ఉపాధ్యక్షులు గార్లపాటి మైపాల్‌రెడ్డి, ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్, కాంగ్రెస్ కిసాన్ నాయకులు రాజిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మాసపేట రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గిద్దల రమేష్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ పందిపెల్లి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీని శుక్రవారం క్యాబినేట్‌లో ఆమోదం చేసిన సందర్భంగా జనగామ పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పాలన అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రాజమౌళి, సర్వల నరసింగరావు పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు బడికె ఇందిర, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర వంగాల కళ్యాణి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, మేడ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వర్దన్నపేట :** శనివారం వర్దన్నపేట పట్టణంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ సర్కార్ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతల హర్షాతిరేకాలు వెల్లివిరుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, నాయకులు పోశాల వెంకన్న గౌడ్, సిలువేరు శ్రీధర్ యాదవ్, ఐత ప్రవీణ్ కుమార్, పులి శ్రీనివాస్, గుజ్జ రవీందర్ రెడ్డి, అక్బర్, దుబ్బాక శివ, చీటూరి రాజు, సారంగపాణి, వెంకటనర్సు, బంగారు సదానందం, తాళ్లపెల్లి శ్రీనివాస్, ఐత సుధాకర్, ఐత యాకాంతం, జన్ను బిక్షపతి, పాకసుజాత, దేవేంద్ర, జగన్, మసూద్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొహెడః** కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్ష పార్టీ అని రైతులకు 2 లక్షల రూపాయల లోపు రైతు రుణ మాఫీ చేస్తామని కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కొహెడ మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కిసాన్ సెల్ అధ్యక్షుడు భీం రెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఆగస్టు15లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలియజేశారని, దాదాపు 31 కోట్ల రూపాయల దాకా రుణమాఫీ తెలంగాణ రైతాంగానికి చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ అంటేనే రైతుల కోసం నిరంతరం కృషి చేసే పార్టీ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏరువాక పౌర్ణమి



**ప్రజాపక్షం/ రేగోడు :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గజవాడ ఎడ్లను ఆవులను రంగురంగులతోనే ముస్తఫ్ చేసి రకరకాల వంటలు చేసి నైవేద్యం పెట్టారు. ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేశారు చిన్న పెద్దలు ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు.

## బగలాముఖి శక్తిపీఠంలో పౌర్ణమి పూజలు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా దేశంలో మొట్టమొదటిసారి మండల కేంద్రమైన శివ్వంపేటలో బగలాముఖి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మితమైన శ్రీబగలాముఖి శక్తిపీఠంలో శనివారం పౌర్ణమి సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. హరిద్రార్చన, అభిషేకం, అష్టోత్తర శతనామార్చనలు, మంగళహారతి, మంత్రపుష్పం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీగురుపీఠం చైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్ తన కుటుంబసభ్యులతో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం భక్తులందరికి ప్రతి పౌర్ణమికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శక్తిపీఠం స్థలదాత పబ్బరమేశ్‌గుప్తా, గంగవరం ఆంజనేయశర్మ, చాగండ్ల బల్విందర్ నాథ్, ఆత్మకమిటి మాజీ డైరెక్టర్ కొండల్, సీనియర్ నాయకులు బాసంపల్లి రామాగౌడ్, పోచాగౌడ్, కామారెడ్డి శ్రీనివాస్, ప్రధాన అర్చకులు సంతోష్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్ గ్రామ శివారులో గల దత్తాత్రేయ స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు, కళ్ళకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ స్వామి వారికి అభిషేకాలు, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ కు చెందిన దత్తాత్రేయ స్వామి భక్తులు శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పౌర్ణమి పర్వదినాన దత్తాత్రేయ స్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అరుణ్, నర్సింగరావు, కనిగిరి సుదర్శన్, దాచారం రాజు, ఉట్ల శ్రీశైలం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ట్యాంక్ నిర్మాణానికి పొన్నం సహకారం

ప్రజాపక్షం/కోహెడః సిద్దిపేట జిల్లా కొహెడ మండలం శనిగరం గ్రామంలో రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ సహకారంతో వచ్చిన 60000వేల లీటర్ల వాటర్ ట్యాంకు మిషన్ భగీరథ 30 లక్షల రూపాయలతో అదనపు ట్యాంక్ నిర్మాణం కోసం కొహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంపెల్లి స్వప్న శశిధర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కర్ర శ్రీహరి, మాజీ సర్పంచ్‌లు కర్ర రవీందర్, శ్రీధర్, మిషన్ భగీరథ డిఈ రుహిన, ఏఈ ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి చంద్రం, రహీం, భిక్షపతి, ప్రతాపరెడ్డి, అనిల్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజాపక్షం/కొహెడః కొహెడ మండల కేంద్రంలో నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన నీట్ పరీక్షల్లో లీకేజీ వలన సుమారుగా 30లక్షల మంది జీవితాలతో చెలగాటం ఆడారని అన్నారు. రెండు దేశాల మధ్య జరిగే యుద్ధాని ఒక్క ఫోన్ కాల్‌తో ఆపానని ప్రల్భాలు పలికిన నరేంద్రమోడీ, పేపరు లీకేజీలను ఎందుకు ఆపుకోలేకపోయారన్నారు.ఈ కార్యక్రమంలోమాజీసర్పంజ్ శెట్టి సుధాకర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు భీంరెడ్డి తిరుపతి రెడ్డి, స్వామి, సుధాకర్, చెన్నారెడ్డి, ముంజ శివ సాయి, ఏళ్ళబోయిన శ్రీకాంత్, ఆవుల మహేందర్,ప్రశాంత్,రంజిత్, రాజేందర్‌రెడ్డి , సంజీవ్, సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలాల వద్ద కేబుల్ వైర్ చోరీ

ప్రజాపక్షం/రఘునాథపల్లి: మండల కేంద్రంలోని గోల్కోని బాయి పరిసర ప్రాంత వ్యవసాయ భూముల వద్ద కందుల అనిల్‌కుమార్ అనే రైతుకు చెందిన వ్యవసాయ పంపు సెట్ల వద్ద స్టార్టర్కు ఉండే కేబుల్ వైర్‌ను శుక్రవారం రాత్రి దొంగలు చోరీ చేయడం జరిగింది. అంతేగాకుండా గతంలో పరిసర ప్రాంతంలోని సుమారు 30 మంది రైతులకు సంబంధించిన వ్యవసాయ మోటార్లకు సంబంధించిన కేబుల్ వైర్లను దొంగలు ఎత్తుకెళ్లడం జరిగిందని బాధిత రైతు తెలిపారు. ఇదిలా ఉంటే కందుల అనిల్‌కు చెందిన స్టార్టర్ కేబుల్ ఒకే నెలలో మూడు సార్లు చోరీ కావడం పట్ల ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ అధికారులు దీనిపై దృష్టి సారించి దొంగల ఆట కట్టించాలని రైతులు కోరుతున్నారు.

## మగ్గంవర్క్‌లో శిక్షణ

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః మహిళలకు మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ జూలై 1 నుండి స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం సంగారెడ్డిలో నెల రోజుల పాటు గ్రామీణ మహిళలకు మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన మహిళలకు (18) నుండి 45 సంవత్సరాలలోపు వారికి ఉచిత భోజనం, ఉచిత వసతితోఉచితంగా మగ్గం వర్క్స్ టూల్ కిట్ ఇవ్వనున్నట్లు ఈ శిక్షణ ఎస్‌బిఆర్ఎస్ ఇటిఐ డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## డబ్బాల దొంగలు అరెస్ట్..రిమాండుకు తరలింపు



ప్రజాపక్షం/కొడిపల్లి: సెంట్రింగ్ డబ్బాలను దొంగిలించే ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మెదక్ ఎస్పీ బాలస్వామి తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సెంట్రింగ్ దొంగల ముఠా కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన పెద్దాపురం అశోక్ గ్రామం మండలం కొల్చారం మెదక్ జిల్లా వాసి తన వృత్తిలో భాగంగా పాపన్నపేట మండలం నాగసన్‌పల్లి గ్రామంలో నూతన ఇంటి నిర్మాణం కోసం సెంట్రింగ్ డబ్బాలు ఉంచగా అవి మరుసటి రోజు దొంగిలించబడడంతో అశోక్ 12 న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి నేతృత్వంలో రెండు టీములుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చాకచక్యంగా సెంట్రింగ్ డబ్బాను తరలించే రాలి ఆటోను గుర్తించారు. దీంతో శనివారం తెల్లవారుజామున నాలుగు 30 నిమిషాలకు ఎస్ఐ రంజిత్ రెడ్డి సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక ట్రాలీ ఆటో ఒక ప్యాసింజర్ ఆటో ఒక బైక్ పై కొంతమంది వ్యక్తులు రాగా ఎస్సై వారిని ఆపగా పోలీస్ వాహనాన్ని చూసి పారిపోతుండగా సిబ్బందితో కలిసి పారిపోతున్న వ్యక్తులను పట్టుకుని విచారించగా సెంట్రింగ్ దగ్గర దొంగతనం నేరస్స్ అంగీకరించారు. అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. దొంగల ముఠాను రిమాండ్ కు పంపనున్నట్లు తెలిపారు. వీరు కొల్చారం, శంకరంపేట్, అల్లాదుర్గం ,మండలాలలో సైతం దొంగతనాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా చౌటాపూర్ మండలం శివంపేట్ గ్రామానికి చెందిన మక్కాని నవీన్, దేరంగుల అనిల్ కొల్చారం మండలం రంగంపేట సంపంగి విజయ్, సంగారెడ్డి జిల్లా చౌటాపూర్ మండలం శివంపేట్ ముక్కని పవన్, సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం శివంపేట్ వడ్డే శ్రీకాంత్, సంగారెడ్డి జిల్లా చోటాపూర్ మండలం శివంపేట్ దేరంగుల వడ్డే యాదయ్య, కొల్చారం మండలం రంగంపేట, దేరంగుల వడ్డే దుర్గ ప్రసాదు, కొల్చారం మండలం రంగంపేట వాదిల వడ్డె దుర్గ ప్రసాద్, పాపన్నపేట్ మండలం నాగసాన్పల్లి, దేరంగుల శ్రీనివాస్ కొల్చారం మండలం రంగంపేట గ్రామం దుండగుల ప్రవీణ్, దండుగుల ప్రవీణ్ మెదక్ జిల్లా అల్లాదుర్గ గ్రామం వీరు చోరీ చేసిన డబ్బాలను నరాయనోళ్ళ నింగల్ప పల్పనూరు గ్రామం వద్ద విక్రయించే వాళ్ళని తెలిపారు. ఈ కేసు చేదనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కౌడిపల్లి ఎస్ఐ రంజిత్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ భాగ్య ఉపేందర్, శ్రీకాంతులని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాడు వైఎస్....నేడు రేవంత్ దమ్మున్న నేతలు



ప్రజాపక్షం/నెక్కొండః నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రైతులకు లక్ష రూపాయలు ఒకేసారి రుణ మాఫీ చేసిన ఘనత ఆయనదని, నేడు ఎనుముల రేవంత్‌రెడ్డి రెండు లక్షల రూపాయలు ఒకే సారి రద్దు చేసే నిర్ణయం రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం తెలపడం ఆశించదగ్గదని ఇద్దరు దమ్మున్న నేతలని టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థానిక శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి చిత్ర పటాలకు అంబేద్కర్ సెంటర్‌లో పాలాభిషేకం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేశాయి. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్‌లు మాట్లాడుతూ దమ్మున్న నేతలు వైఎస్ తర్వాత రేవంత్‌రెడ్డి అని రుణ మాఫీ అంటూ గతంలో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను, రైతులను అప్పులపాలు చేసిన ఘనత వారిదని, గత ప్రభుత్వం విడతలుగా రుణమాఫీ అంటూ తీసుకున్న అప్పుకు రెండితలు అప్పుచేసి ఇటు రైతులను, అటు బ్యాంకును ఇబ్బంది పాలు చేశారని, కానీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గం ఒకేసారి ఏకంగా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయుటకు క్యాబినెట్ ఆమోదం తెలపడం సాహసోపేతమైన నిర్ణయమన్నారు. ఆడు మగాడ్రా బుజ్జి అనే సినిమా డైలాగ్‌కు 100 శాతం న్యాయం చేసిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, చల్ల పాపిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, కొల్లు సుబ్బారెడ్డి, సాయన్న, సంజీవ, మాజీ ఎంపిటిసి ఇదునూరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లుకు పరామర్శ



ప్రజాపక్షం/మంగపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి పాయం రాములమ్మ ఇటీవల మృతి చెందగా శని వారం కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి మణుగూరు లోని ఎమ్మెల్యే పాయం నివాసంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని పరామర్శించారు. పాయం రాములమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రాములమ్మ దివంగతులు కావడం పట్ల ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. అనంతరం రాములమ్మ చిత్రపటం వద్ద పుష్ప గుచ్ఛం వుంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాడి దామోదర్ రెడ్డి, కావేరి ఆగ్రోస్ ఎండి దాట్ల శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి క్షేత్రంలో పూజలు



ప్రజాపక్షం/గజ్వేల్ : చదువుల తల్లి, ప్రముఖ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి క్షేత్రంలో శనివారం మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు మూల నక్షత్ర మహోత్సవానికి అంకురార్పణ చేశారు. అనంతరం అమ్మవారికి విశేష అభిషేకం, లక్ష పుష్పార్చన, చండీ హోమం, ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అలాగే విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు తమ చిన్నారులకు అక్షర శ్రీకారాలు చేయించుకోగా, క్షేత్రాన్ని దర్శించిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## రెండురోజులు నీటి సరఫరా బంద్

ప్రజాపక్షం/ఖిలా వరంగల్ః వరంగల్ దేశాయిపేట్ ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ పరిధిలో పైప్‌లైన్ మరమ్మత్తు పనులు కొనసాగుతున్న రెండు రోజులు నీటి సరఫరా ఉండదని అట్టి ఫిల్టర్ బెడ్ పరిధిలోని ప్రాంతాల ప్రజలు సహకరించాలని బల్దియా ఈఈ శ్రీనివాస్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఫిల్టర్‌బెడ్ పరిధిలోని ప్రాంతాలైన దేశాయిపేట, కొత్తవాడ, ఆటోనగర్, పోచమ్మమైదాన్, ఎల్‌బినగర్, కాశిబుగ్గ, కంటి హాస్పటల్, ఎంజిఎం ఆసుపత్రి ఏరియా కేఎంసి హాస్పటల్, ఎంజిఎం ఆసుపత్రి ఏరియా కేఎంసి మట్టెవాడ, వరంగల్ చౌరస్తా, బట్టల బజార్, సంతోషిమాతా కాలనీ, ఏరియా హంటర్‌రోడ్డు, చార్‌బౌలి, గోవిందరాజుల గుట్ట, క్రిస్టియన్ కాలనీ, లేబర్ కాలనీ, ఎస్ఆర్‌టి ఎనుమాముల, ఆరేపల్లి, కొత్తపేట, గొర్రెకుంట, కీర్తినగర్, పైడిపల్లి, మొగిలిచర్ల, ధర్మారం ప్రాంతంలో నీటి సరఫరా ఉండదని ప్రజలు గమనించి సహకరించాలని ఈఈ కోరారు.

## వనరులను కాపాడుకుందాం




ప్రజాపక్షం / నర్సంపేట : విలువైన వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ సెంకడరీ (బాలికల) పాఠశాలలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వర్షారణ్య పరిరక్షణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అటవీ నిర్మూలన, విలువైన వనరుల విధ్వంసం జరుగకుండా అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచంలోని వర్షారణ్యాలను రక్షించడం, ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం జూన్ 22తేదిన ప్రపంచ వర్షారణ్య పరిరక్షణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు, పిఈటి స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బలరాం కృషి అపూర్వం

ప్రజాపక్షం/హసన్‌పర్తి: సమాజం సుస్థిరంగా అభివృద్ధి పథంలో నిలబడాలంటే ప్రతీ ఒక్కరూ విద్యావంతులు కావాలని విద్యాభివృద్ధి కోసం మండల కేంద్రంలో సరస్వతీ విద్యా మందిరాన్ని నిర్మించి అందులో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ ఎందరినో తీర్చిదిద్దిన చరిత్ర నేదునూరి బలరాముది అని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన నేదునూరి బలరాం భౌతికదేహానికి నివాళులర్పించారు.